# ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు రోడ్డెక్కితే సీజ్




మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 07 జూన్, 2025 | పేజీలు :08

# ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారితో త్వరితగతిన పనులు మొదలు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1413 ఇండ్లు గ్రౌండింగ్ కాగా, మిగతావి కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు గ్రౌండింగ్ పై ఆరా తీశారు. ఇండ్ల మార్క్ ఔట్ లో ఉత్తమ పనితీరు చూపుతున్న పంచాయతీ కార్యదర్శులను అభినందించారు మిగతావారు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నదని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఫోటో తీసి అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి దాదాపు పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి ఇసుక తరలించి ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఐదు గ్రామపంచాయతీల్లో కంపోస్ట్ షెడ్లు నిర్మించే ఏర్పాట్లు త్వరలో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓషర్ఫుద్దీన్, డీఎల్పీఓ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 'శుక్రవారం సభ' బేష్..

## కలెక్టర్‌కు మంత్రి సీతక్క అభినందన

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ మంచి కార్యక్రమమని, మహిళా సమస్యల పరిష్కార వేదికగా ఉన్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని పంచాయతీరాజ్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ (సీతక్క) అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యచరణపై హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో గల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈ నెల 4, 5న మేధో మథన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు సంబంధించిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించగా కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న 'శుక్రవారం సభ' గురించి కరీంనగర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పవర్ పాయింట్ ప్రజెంటేషన ద్వారా వివరించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు వివిధ సామాజిక సమస్యల పరిష్కారానికి ఈ సభ ఏ విధంగా ఉపకరిస్తుందో తెలియజేశారు. మేధో మథన సదస్సుకు హాజరైన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క, ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ శుక్రవారం సభ ప్రజెంటేషన్‌ను తిలకించి అభినందించారు. శుక్రవారం సభను అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తే మంచి ఫలితాలొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం సభ విధివిధానాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సంధర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపివోలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ని కలెక్టరేట్‌లో శుక్రవారం సత్కరించారు.




## భూ సమస్యలపై వచ్చిన
# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి



## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని మూలసాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు తెలుపుతూ బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామ పంచాయతీలను కలుపుకుని ఏర్పడిన లోపభూయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. మున్సిపల్ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు, ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు. ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ సాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుద్దీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని వివరించారు. నగరపాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉందన్నారు. అధికారులు ప్రక్రియ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు , డివిజన్ ఇంచార్జిలు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోరమే రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం కొత్తపల్లి రామన్నపల్లెలో భూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 167 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగిందన్నారు. గ్రామాలలో జరిగే భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్ ఎంపిఎస్‌వో, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## రెవెన్యూ రికార్డులో తప్పుగా పట్టా పొందిన వ్యక్తి పేరును తొలగించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ శివారు సర్వే నెంబర్ 106లోని పంచాయతీకి సంబంధించిన భూమిలో రెవెన్యూ రికార్డు తప్పుగా నమోదు చేసుకొని పట్టా పొందిన అర్కటి కొమురయ్య పేరును తొలగించాలని గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిలోనే ప్రభుత్వ పాఠశాల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, మిషన్ భగీరథ పంప్ హౌస్ నిర్మాణం చేయడం జరిగిందని, అయితే అర్కటి కొమరయ్య ఈ భూమిని 2017 సంవత్సరంలో అతని పేరుపై అక్రమంగా తప్పుడు పట్టా చేసుకున్నాడని, ప్రస్తుతం ఇతని పేరు ఈ సర్వే నెంబర్ 106లో ఎలాంటి భూమి లేదని, అర్కటి కొమురయ్య అక్రమంగా కొనసాగుతున్న 0.20గుంటల భూమిని తప్పుడు పట్టా చేసుకున్నందుకు రెవెన్యూ రికార్డుల నుంచి అతని పేరును తొలగించి, భూమిని గ్రామ పంచాయతీ స్వాధీనం చేయాలని ఈ వినతి ద్వారా గ్రామస్తులు కోరారు.

## 100శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధించిన జిల్లెల్లపల్లి న్యూ ప్రాథమిక పాఠశాల

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి న్యూ ప్రాథమిక పాఠశాల 100శాతం ఎన్రోల్మెంట్ సాధించింది. జిల్లెల్లపల్లి (న్యూ) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, అంగన్వాడీ టీచర్స్ గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాలకి మంచి స్పందన లభించింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను నూతనంగా 6 గురు అడ్మిషన్స్ పొందారని, దీంతో 100 శాతం ఎన్రోల్మెంట్ జరిగినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## మోడీ నాయకత్వంలో దేశం సురక్షితం



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ పట్టణ బిజెపి వర్క్ షాప్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు అధ్యక్షతన శుక్రవారం రోజున జరిగింది. ముందుగా బిజెపి శ్రేణులు పార్టీ జెండా ఎగరవేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నాయకత్వంలో జరిగిన దేశం అన్ని రంగాలలో సురక్షితంగా వుందని కొనియాడారు. వికసిత్ భారత్ అమృతకాలం సేవా, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ప్రతి బిజెపి కార్యకర్త మోడీ ప్రభుత్వం చేసిన సేవలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీతడం కోసం సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసారని సంపత్ రావు గుర్తు చేశారు. భారత దేశంలో తయారైన సైనిక సంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం, మన దేశ శాస్త్రవేత్తల గొప్పతనాన్ని ఈ యుద్ధం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ అధ్యక్షులు గంగి శెట్టి రాజు, పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ పైల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, కో కన్వీనర్ బొరగల సారయ్య, కొలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు యాంసాని శశిధర్, యాళ్ల రాజిరెడ్డి, మోహన్, బూత్ అధ్యక్షులు తాళ్ళపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సంబరాలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సొంత కల నెరవేరడంతో సంతోషం వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్నారు. మంజూరైన లబ్ధిదారులు ముహూర్త చూసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకు రుణపడి ఉంటామని చెప్పారు. ఏండ్ల తరబడి ఇల్లు లేకపోవడంతో నరకయాతన పడినట్లు వారు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను గుర్తించి సొంతింటి కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, లింగంపల్లి కృష్ణారెడ్డి, లింగంపల్లి మల్లారెడ్డి, బామండ్లపల్లి సంపత్, శనిగరపు రాజు, శనిగరపు ఓదెలు, వంశీకృష్ణ, ప్రశాంత్, లబ్ధిదారులు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ధర్నా



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకే మంజూరీ చేయాలని చిగురుమామిడి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. అర్హులైన పేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, దానికి అధికారులు వంత పాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. రాజీవ్ యువ వికాసం విషయంలోనూ చాలా తప్పిదాలు చేశారన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటువంటి వాళ్లని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులను, అధికారులను ఎక్కడికక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఎస్సై శ్రీనివాస్ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచులు ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచులు సన్నీళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, బుర్ర తిరుపతి, తోడేటి శ్రీనివాస్, కత్తుల రమేష్, నాగెల్లి రాజిరెడ్డి, రావుల వెంకన్న, నారాయణ, పిల్లి వేణు, బిల్లా వెంకట్ రెడ్డి, సన్నీళ్ల మల్లేశం, బోయిని రమేష్, నాయకులు మహంకాళి కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రేకుర్తిలో గల సాన్వి జూనియర్ కళాశాల, సాన్వి డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సాన్వి విద్యాసంస్థల చైర్మన్ ఎర్రంశెట్టి మునీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ నెల 8న స్థానిక అంబేద్కర్ స్టేడియంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. అండర్ 18 విభాగం తో పాటు సీనియర్ 35 ప్లస్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు కేటగిరీలుగా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విన్నర్‌కు 3 వేలు, రన్నర్‌కు 2 వేల నగదు పారితోషికాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 9246 966 6660 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## రంగారావుపల్లిలో బడిబాట గ్రామసభ



**ప్రజాపక్షం/గంగాధర:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ రంగారావుపల్లి గ్రామంలోని తల్లిదండ్రులందరూ ఆంగ్ల మాధ్యమంలో చక్కని విద్యాబోధన కోసం వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామసభలో పంచాయతీ సెక్రటరీ మౌనిక, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, గ్రామ విడిసి చైర్మన్ పాశం కుమార్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు రాధిక, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, వివిధ సంఘాల ప్రతినిధులు దోమకొండ కమలాకర్, గ్రామ స్వశక్తి సంఘాల ప్రతినిధులు శ్రీలత, గ్రామస్తులు తదితరులున్నారు.

## పేదల కలలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల అర్హత పత్రాలను భగవాన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవాన రెడ్డి మాట్లాడుతూ పేదల కలలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ సర్కారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల పక్షాన ఉంటూ ఎన్నికల హామీలను నెరవేర్చుకుంటూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లుగా చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే చేస్తుందన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, రుణమాఫీతో పాటు అనేక పథకాలు అమలు చేసిందన్నారు. ఓర్వలేక కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని, వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, సమ్మయ్య, మల్లేష్ తదితరులున్నారు.

## వైన్స్ పర్మిట్‌రూంలో దొంగతనానికి యత్నం

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండల కేంద్రంలోని మణికంఠ పర్మిట్ రూంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి యత్నించారు. వివరాల్లోకి వెళితే వైన్స్ రాత్రి పది గంటలు మూసివేసిన అనంతరం పర్మిట్‌రూంలో పనిచేసే సిబ్బంది పనులు ముగించుకుని రాత్రి 11 గంటలకు షాపు మూసివేసి వెళ్లిపోయారు. తిరిగి శుక్రవారం ఉదయం 9 గంటలకు పర్మిట్‌రూం యజమాని వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. కాగా ఎటువంటి నగదు, వస్తువులు దొంగతనం జరగలేదు. ఇనుపరాడ్‌తో తలుపులు పగలగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసిందని షాపు యజమాని మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు.

# హ్యాండ్‌బాల్ పోటీల్లో గోల్డ్‌మెడల్

**ప్రజాపక్షం/రామడుగు:** నల్గొండ జిల్లా నకిరేకల్‌లో ఈనెల 4 నుంచి 6 వరకు జరిగిన జూనియర్స్ బాయ్స్,గర్ల్స్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లాపై ఫైనల్‌లో 2013 స్కోర్‌తో కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ జట్టుకు కోచ్‌గా మూల వెంక టేష్, మేనేజర్‌గా శ్రీకాంత్ వ్యవహరించారని తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ తెలిపారు. ఈ విజయం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసర వేణి లక్ష్మణ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యద ర్శులు నందెల్లి మహిపాల్, జనార్ధన్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసో సియేషన వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్, రమణారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాబు, శ్రీనివాస్ తది తర క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.




# రైతుల భవిష్యత్ కోసమే గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలు

**ప్రజాపక్షం/ముత్తారం:** గత ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల భవిష్యత్ కోసమే అనేక ఆలోచనలు చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యాన పట్టు పరి శ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ ఫాం తొలి పంట దిగుబడిని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ అహర్ని షలు రైతుల కోసమే ఆలోచనలు చేశారని అన్నారు. గత ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన ప్రతి ఆ లోచన రైతుల బాగు కోసమేనని అన్నారు. మొట్టమొదటగా 24గంటల విద్యుత్, రెండో విడతగా సాగునీరు ఇచ్చారనని, రై తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సాగు కోసం పెట్టుబడి సాయం అందించారని తెలిపారు. ఒకే పంటకు పరిమితమై న రైతులు సరైన దిగుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పంట సాగు విధానంలో మార్పు వస్తే బాగుంటుందనే గొప్పగా ఆలోచన చేశారన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ ఫాం సాగు కు ప్రోత్సాహం అందించారని గుర్తు చేశారు. జిల్లాలోని ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కు చెందిన నాంసాని సమ్మయ్య ముందుకు వచ్చి ఆయిల్ ఫాం పంట సాగు చేశారని, మూడేళ్ల తర్వాత పంట చేతికి వచ్చిందన్నారు. ఈ పంట 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తూనే ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు. కేసీఆర్ ఆలోచనలు ఎంత గొప్పగా ఉంటాయో ఇలాంటి చూస్తేనే అర్థమవుతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ ఆకాశం వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయని, కరెంటు, కనీసం పెట్టుబడి సాయం కూడా ఇవ్వకపోవడంతో అనేక విధాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటను అమ్ముకో వడానికి నానా తంటాలు పడాల్సివస్తుందని, కనీసం పంట కొనేవాళ్లు కరువయ్యారని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# జనగామ ను ఒకటవ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్.రామగుండం నగర పాలక సంస్థ పరి ధిలోని 9వ డివిజన్ జనగామ ను డివిజన్ ల సంఖ్య పెంపుదల లో భాగంగా 12 వ డివిజన్ గా కార్పొరేషన్ అధికారులు ఇచ్చిన పత్రికా ప్రకటన లో ప్రకటించారని, దానికి బదులుగా ఒకటవ డివిజన్ గా ఏర్పాటు చేయాలని మరియు ఇతర వార్డులకు చెందిన ఓట్లను జన గామ లో కలుపకుండా ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపు నూరి రమేష్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.శుక్ర వారం కార్పొరేషన్ కార్యాలయం లో దీనిపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అదేవి ధంగా కార్పొరేషన్ అధికారులు ప్రకటించిన పత్రికా ప్రకటన లో జనగామ కు చెందిన ఇంటి నెంబర్ 721 నుంచి 72400 వరకు అగుపడుట లేదని, ఈ ఓట్లు ఏ డివిజన్ లో కలిపారో తెలియని పరిస్థితి ఉందని, పార్ట్ అని ప్రకటనలో పెట్టడం వల్ల అందులో ఏ ఇంటి నెంబర్ లు ఉంటాయో ప్రజలు అనుకుంటున్నారని, కనుక జన గామ లో ఉన్న ఓట్లను ఇతర డివిజన్ లో కలుపకుండ, పురాతన చరిత్ర కలిగిన జనగామ ను ప్రత్యేక డివిజన్ గా, 12 వ డివిజన్ కు బదులుగా ఒకటో డివిజన్ గా మార్చాలని ఆయన కార్పొరేషన్ అధికారులను కోరారు.



# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతే ముఖ్యం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినా దంలో భాగంగా ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు మరియు CDMA(కమిషనర్ డైరె క్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ) మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు న మున్సిపల్ కార్యాలయంలో మెడికవర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ కరీంన గర్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికు లకు ఆఫీస్ సిబ్బందికి బిపి,షుగర్, ఈసీజీ తో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు ఈసందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ రోజు అనునిత్యం పెద్దపల్లి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచడంలో అనునిత్యం కష్ట పడుతున్న మా ఫ్రంట్ లైన్ వారియర్స్ మిత్రులకు మేము ఎంత చేసిన తక్కువే వారి ఆరోగ్య భద్రత కోసమే ఈరోజు ఈకార్య క్రమం నిర్వస్తున్నామని ఈకార్యక్రమనికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్ మరియు మ్యాక్స్ విజన్ కరీంనగర్ వారికి మరియు మాకు సహకరించిన మీడియా మిత్రు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,పారిశుధ్య కార్మికులు ,మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జూలై 7న ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిద్దాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** జూలై 7న ఎమ్మార్పీ ఎస్ 31వ వార్షికోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్ర వారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ అధ్యక్ష తన నిర్వహించారు. అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం కార్యాచరణపై చర్చించారు. నెల రోజులపాటు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా శ్రమిద్దా మని ప్రతినబూనారు. నూతన కమిటీల ఏర్పా టుతో సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయక త్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమ వుదామని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పెద్ద పల్లి జిల్లా ఇంచార్జీ, ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని ప్రసం గించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్య క్షుడుమంథని చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ పెద్ద పల్లి మండల ఇంచార్జ్ అంబాల నరేష్ మాదిగ, పల్లె బాపు, మడిపల్లి దశరథం, కొండల రాజేం దర్, కాసిపేట రాజయ్య, పాల్గొన్నారు.

# ప్రారంభమైన బడిబాట

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో శుక్రవారం బడిబాట కార్యక్రమం ప్రారంభించామని మండల విద్యాధి కారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు. బడిబాట షెడ్యూల్లో భాగంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ హాజర య్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, డ్వాక్రా మహిళలు అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు

**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం ఆదేశాల మేరకు గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లకు హౌజింగ్ ఏఈ యశ్వంత్ ముగ్గులు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధ ర్భంగా మాజీ ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెర వేరుస్తోందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఇంది రమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు దశలవా రీగా మంజూరు చేస్తూ వారి కలలను సాకారం చేయడం పట్ల హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సత్యం, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో ఒకరు మృతి

**ప్రజాపక్షం/ముత్తారం:** కిడ్నీ వ్యాధితో ఒకరు మృతిచెందిన సంఘ టన శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో చోటుచేసు కుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఓడేడ్ గ్రామానికి చెందిన ఎండి చాంద్ (46) గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో మరణించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య అమీనా,కుమారుడు, అనిఫ్ తోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.కాగా చాంద్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, నరేడ్ల రమేష్, బొమ్మిడి మల్లేష్, షేర్ స్వామి, ఐలాపురం కుమార స్వామి తో పాటు తదితరులు కుటుంబ సభ్యులు ఓదార్చి మృతు డికి నివాళులర్పించారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెల్కల జితేందర్ యాదవ్ కి గత కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ యాదవును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పరమర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ బడులు ప్రగతి మెట్లు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లల్లో శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక, ఉద్వేగ, సామాజిక వికాసం కలుగుతుందని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగా హన కల్పించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలశాలకు చెందిన ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూలసాల, అంకంపల్లి గ్రామాలలో ఇల్లిల్లు తిరిగారు. మూలసాలలో ఉపాధి హామీ పని జరుగుతున్న ఎస్సా రెస్పీ కెనాల్ ప్రాంతానికి ఉపాధ్యాయులు వెళ్లి కూలీలలో ప్రభుత్వ విద్య పట్ల భరోసా కల్పించారు. అలాగే సమీప గ్రామమైన అంకం పల్లిలో ఇల్లిల్లు ప్రచారాన్ని చేపట్టారు. ఉన్నత విద్యార్హతలు కలిగి, సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధన వల్లనే పిల్లల్లో సర్వాంగీన వికాసం జరుగుతుందని తెలిపారు. దశాబ్దాల బోధనా వృత్తి అను భవం గల ఉపాధ్యాయుల సేవలను గ్రామ ప్రజలు వినియోగించు కోవాలని సూచించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో చదివే పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, సమ దుస్తులు, మధ్యాహ్న భోజనం సౌకర్యాలను వినియోగించుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సర్దార్ అబ్దుల్ హై జావీద్, ఉపాధ్యాయులు దెబ్బెట రాములు, కూకట్ల తిరుపతి, లోకె సదానందం, అంకతి సంజీవ్, సాధుల వెంకటేశ్వర్లు, బాదం జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ బడుల మూలంగానే పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని వివరించారు.

# నగునూరులో బడిబాట గ్రామసభ



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్ర మంలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్‌లో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా నగునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా ఎంపిడివో, నగునూర్ స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సదు పాయాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్యను పంచాలని సూచిం చారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ద్వారా బోధన, కంప్యూటర్ శిక్షణ వంటి ఆదర్శ వంతమైన బోధనలు జరుపుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన, సాంకేతిక సౌకర్యాలతో గుణాత్మకమైన నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అంకితభావంతో అందిస్తున్నారన్నారు.

# జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఎంపిక

ప్రజాపక్షం/గొల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య దిశగా ప్రోత్సాహించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలు (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ )అందజేస్తోంది.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు (ఎన్ఎంఎంఎస్ )కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు .గతేడాది నవంబర్ 24న ఎనిమిదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన విద్యార్థులు కె. హర్షిత్ రెడ్డి , బి. లాస్య , ఎస్.రిషిక లు జాతీయ ప్రతిభా స్కాలర్షిప్ నకు ఎంపికయ్యారని తెలిపారు . వీరికి ఈ స్కాలర్షిప్ నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12 వేలు అందిస్తారు. 9 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు నాలుగేళ్ల పాటు రూ.48 వేల ఉపకార వేతనం వస్తుందన్నారు . నగదును ప్రతి సంవత్సరం విద్యార్థి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు .ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ సుంకరి రవి ,వైస్ ప్రిన్సిపల్ జి .తిరుపతి అభినందించారు.



## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి చట్టం



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి: గత టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ధరణి భూ సమస్యలకు మూలం అయితే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం రూపొందించిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా రాయికల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని అన్నారు గత ప్రభుత్వం 2017 డిసెంబర్లో రెవెన్యూ అధికారుల ఇష్టానుసారంగా ధరణి పేరుతో భూరికార్డుల ప్రక్షాళన చేసి రైతులకు శాపంగా మారి రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు . నూతన భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను ఫిర్యాదు రూపంలో తీసుకొని పరిష్కార మర్గం చూపుతున్నట్లు తెలిపారు. ఇరువర్గాల మధ్య వివాదాలకు తోడు ఒకే సర్వే నెంబర్ ఉండి పట్టా ప్రభుత్వం భూమిగా మారితే సాగు భూములు రైతులకు పట్టా కాకపోవడం వంటి రైతుల భూ సమస్యల ఫిర్యాదును తాహసీల్దార్ , ఆర్డీవో, సబ్ కలెక్టర్ , కలెక్టర్ రెవెన్యూ ట్రిబ్యూనల్ ఇలా దశల వారీగా సమస్యలకు నూతన భూభారతి చట్టం పరిష్కారం మార్గం చూపుతుందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**గతంలో రేషన్కార్డు ఒక కలగా మిగిలింది...**

రెండు పర్యాయలు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన 9 ఏండ్లలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హతకు అనుగుణంగా రాజకీయాలకు అతీతంగా ఆర్భాటాలు లేకుండా రేషన్ కార్డు కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు 600 స్క్వేర్ ఫీట్స్ లోపు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలను అందిస్తుందనిఅ న్నారు. ఉద్యోగ కల్పనతో పాటు యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాజీవ్ యువ వికాస్ పథకంలో మొదట విడతగా 50 వేలు, లక్ష రూపాయల లోన్ల లబ్ధిదారులకు ఎంపిక చేసి పథకం అమలు చేస్తుందన్నారు. సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీసం వరికి 2500 మద్దతు ధర కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్రెడ్డి, నర్సయ్య,దివాకర్, షాకీర్, శ్రీకాంత్, రాజేష్,నరేష్, గోపాల్, పాల్గొన్నారు.

## రైతులపై అక్రమ కేసులు పెట్టవద్దు



ప్రజాపక్షం/ముస్తాబాద్: కాలుష్యాన్ని వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీ తమ ప్రాంతంలో పెట్టొద్దని గత పది నెలలుగా పోరాటం చేస్తున్న జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద జన్వాడ గ్రామ ప్రజలపై నిన్న కాంగ్రెస్ ప్రభుత్వం విచక్షణ రహితంగా రైతులను అక్రమంగా కేసులు పెట్టి రైతులను రిమాండ్ కు తరలించారు అన్నారు. ముస్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కడానికి అడ్డగోలు హామీలను ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే సత్తాలేక ప్రజాక్షేత్రంలో ఓడిపోతూ.మరో పక్క ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి కార్యక్రమాలు చేస్తున్నదని అన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీని పెట్టవద్దని తద్వారా ఆ ప్రాంత ప్రజలకు, రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేష్, ముక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్వాసకోశ వ్యాధులకు మృగశిర ఆయుర్వేద ఔషధం



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము జగిత్యాల వారి ఆధ్వర్యంలో గత 15 సంవత్సరముల నుండి మృగశిర కార్తె సందర్భంగా ప్రతి సంవత్సరము మిరుగు మందు మృగశిర ఆయుర్వేద ఔషధం పంపిణీ చేస్తున్నారు. ఈ మృగశిర ఆయుర్వేద ఔషధము సేవించిన వారికి శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, అస్తమా, ఐసినోఫైలియా మొదలైన అలర్జీ సంభందించిన వ్యాదులను నయం చేస్తూ మరియు రోగ నిరోధకంగా ఉపయోగపాడుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని నిర్వహకులు తెలియజేసారు. మృగశిర కార్తె సందర్భంగా ఈ నెల 8 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు మృగశిర ఆయుర్వేద ఔషధం పంపిణీ చేస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాని జగిత్యాల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలువినియోగించుకోవాలని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము చింత కుంట చెరువు దగ్గర జగిత్యాల ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొద్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్ తెలియజేసారు.

## మహిళల ఆదాయాభివృద్ధి ధ్యేయం



ప్రజాపక్షం/జగిత్యాలరూరల్: మహిళా సంఘాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు మహిళలను కోటీశ్వరులగా తీర్చి దిద్దే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆయా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మహిళలకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు. జగిత్యాల రూరల్ మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున జగిత్యాల, చొప్పదండి నియోజకవర్గాలకు చెందిన మహిళా స్వయం సహాయక సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించమన్నారు. అలీవ్ మహిళా శక్తి రాష్ట్ర ప్రాజెక్టు అధికారిణి పద్మావతి అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఐకేపీ మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఏ.ఎల్.ఈ.వి.పి (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలెటరేటింగ్ ఎం.ఎస్.ఎం.ఇ పెర్ఫార్మన్స్ ) లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సహకారంతో ఒకరోజు గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి ఔత్సాహిక మహిళలకు పదిహేను రోజులు పరిశ్రమల నిర్వహణ, మార్కెటింగ్ నిర్వహణ తదితర అంశాల మెళుకవలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి, ఎపిడి చరణ్ దాస్, జిల్లా డిపియంలు భారతి, మల్లేశం, జిల్లా ఎపియం కె.చక్రవర్తి, మండల ఎపియం వి. గంగాధర్, ప్రాజెక్టు కొ ఆర్డినేటర్ ఎస్.అనిల్, కౌన్సిలర్ జీ. ప్రణీత, డి.యం.జీలు దాస్, సంతోష్, సీ.సీ.లు పి.గంగారాం, బి.రవీందర్, బి.మరియా, జి.శ్రీనివాస్, పి.సాగర్, జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్, సారంగాపూర్, వి.ఓ.లు తదితరులు హాజరయ్యారు.

## ఎన్ఎంఎంఎస్ ఎంపికకు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిండమే

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎంపిక ఫలితాలు గురువారం రోజున సాయంత్రం విడుదల అయ్యాయని, జగిత్యాల రూరల్ మండలం తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎంపిక కావడం జరిగిందని తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి పాఠశాల ప్రిన్సిపల్ సరిత దేవి తెలిపారు. పాఠశాల నుంచి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన 12 మంది విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సరిత దేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## నవగ్రహ దేవత పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్ పర్సన్

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ శివలింగ నందీశ్వర గణపతి సహిత నవగ్రహ దేవత పున ప్రతిష్ట కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు దావ వసంత సురేష్ లకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, విగ్రహ దాతలు కమలాకర్ రావు, దంపతులు గంగారావు, పవన్ రావు, రాజేష్ రావు,గ్రామస్థులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లి గ్రామ హనుమాన్ ఆలయం పున: నిర్మాణ మహోత్సవం

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామ హనుమాన్ ఆలయ పునః నిర్మాణ మహోత్సవం 2 వ రోజు కార్యక్రమంలో భాగముగా శుక్రవారం రోజున శివలింగం, నంది,వినాయకుడు స్వామి వార్ల ప్రతిష్ట, నవగ్రహాల విగ్రహాల ప్రతిష్ట చేయడం జరిగిందని అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హనుమాన్ ఆలయ నిర్వాహన కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హనుమాన్ ఆలయ నిర్వాహన కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ అన్ని కుల సంఘాల సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క దరఖాస్తుదారు సమస్యకు పరిష్కారం

ప్రజాపక్షం/మల్యాల : భూ సంబంధిత సమస్యలను తెలపటానికి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాల లో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోయే భూభారతి రెవెన్యూ సదస్సు లను రైతులు భూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తులను అధికారులు పరిశీలించి సమస్యను బట్టి ప్రతి ఒక్క దరఖాస్తుదారు సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు .ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యమంలో తహసిల్దార్ కే. వసంత, గిర్దవార్ డి.రాణి , రెవెన్యూ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంత రాయం

ప్రజా పక్షం/మల్యాల : మల్యాల మండలం మ్యాడంపెల్లి విద్యుత్ ఫీడర్ పరిధి లో శనివారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 8.30 గంటల నుండి 12 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఏ ఈ దయానంద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. దీని వలన తక్కళ్ల పెల్లి సబ్ స్టేషన్ పరిధిలో మ్యాడంపెల్లి గ్రామానికి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ వివరించారు.

## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతన ఎస్ఐకి సన్మానం



**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ భవన్‌లో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిలువేరి నర్సయ్య ఆధ్వర్యంలో జన్నారం పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గొల్లపల్లి అనూషను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్యతో పాటు, సీనియర్ ప్రాతికేయులు ఎంబడి మల్లేశం, పూదరి సత్యం, మందపల్లి కాంతయ్య, జాడి వెంకట్, రమేష్, శ్రీనివాస్, సతీష్, శివరామకృష్ణ, సత్యం, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాన్సన్‌నాయక్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ జన్నారం:** జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో బాధంపెల్లి చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించార. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజారాం రెడ్డి, సుల్వ జనార్ధన్, తాజా మాజీ ఎంపిపి మాదాడి సరోజన, నాయకులు ఫజల్‌ఖాన్, భరత్, రాజేష్‌యాదవ్, సత్యం, ప్రసాద్‌నేత, రాకేష్, నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బడిబాట కార్యక్రమం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధ్యాయులచే మండల ఉన్నతాధికారులచే బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాజువీర్,మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడమే బడిబాట యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.డ్రాప్ అవుట్ పెరగకుండా తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్,అశా కార్యకర్తలు,పిల్లలు తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో.. భూసమస్యలకు పరిష్కారం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శుక్రవారం సారంగాపూర్ మండలంలోని యాకర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ,గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల భూ సమస్యలను అధికారులే ప్రత్యక్షంగా గ్రామాలకు వచ్చి స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత భూ రికార్డుల పరంగా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు.ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెండు దశల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులను సదస్సుల సందర్భంగా సమర్పించాలని,వాటిని అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని కలెక్టర్ వివరించారు.దరఖాస్తులన్నింటినీ రిజిస్టర్లలో నమోదు చేసి,అభ్యర్థులను రసీదులు అందించాలని అధికారులకు సూచించారు.సదస్సులకు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్..ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఆ తరువాత బడిబాట కార్యక్రమం,పాఠశాల విద్యార్థుల హాజరు,విద్యా ప్రమాణాలపై చేపడుతున్న కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,తహసీల్దార్ శ్రీదేవి,అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ప్రభుత్వ చేపట్టిన భూ భారతి ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం సింగారావుపేట గ్రామంలోని ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూసమస్యలపై వివరంగా దరఖాస్తులు సమర్పించాలని, రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను కేటగిరీలవారిగా రిజిస్టర్లు నమోదుచేసి వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుతో పాటు భూమికి సంబంధించిన పత్రాలను జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించవచ్చని తెలిపారు. తహసీల్దార్ రియాజ్ అలీ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మనఊరి బడిని మనమే అభివృద్ధి చేసుకోవాలి

### కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి కటుకం మధుకర్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ఐదు సంవత్సరాలు నిండిన ప్రతీ పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని ఇది ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలని, మన ఊరి బడిని మనమే అభివృద్ధి చేసుకోవాలని కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి జిల్లా కోఆర్డినేటర్ కటుకం మధూకర్ అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్న పాఠశాల వంజిరిలో నిర్వహించిన ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి మానేసిన వారు, ప్రత్యేక అవసరాలు గలవారు, తల్లిదండ్రులు లేని పిల్లలు ఇలా చదువుకు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ప్రతీ ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం. పృథ్వీరాజ్, ఎపిపిసి చైర్మన్ పి. పద్మ, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఉపాధ్యాయులు హరీష్, సుశీల దేవి, శివానంద, అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, సక్కుబాయి, కమల , గ్రామ నాయకులు నానయ్య, రావూజి, బాబాజి, కార్తిక్, కాంతారావు, ఆశ వర్కర్ దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక భోజనం అందించాలి




**ప్రజాపక్షం/సోన్ :** సోన్ మండలంలోని కేజీబీవీ సోన్ లో నిర్వహించిన కేజీబీవీ,టిఎస్ఎంఎస్, యుఆర్ఎస్, గురుకుల పాఠశాలలో పని చేస్తున్న వంటసిబ్బందికి నూతన మెనూపై ఒక రోజు శిక్షణకార్యక్రమానికి జిల్లా విద్యాధికారి పి.రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వారి విద్యాప్రగతికి తోడ్పాడాలని సూచించారు. అందుకు వంట సిబ్బంది సరైన జాగ్రత్తలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులతో రుచికరంగా వండి, పడ్డించాలని తెలియజేశారు. ఇందుకోసం హైదరాబాదులో ఒక రోజు శిక్షణతీసుకోని వచ్చిన డిఆర్పీలు చేప్పే అంశాలను జాగ్రత్తగా విని సరైన ప్రమాణాలను పాటిస్తూ ఎస్ఓపి ప్రకారం నూతన మెనూ ప్రకారం వంటలు వండి విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులకు అన్ని పోషకాలకుతో కూడిన నాణ్యమైన తాజా కూరగాయలు, సరుకులతో రుచికరంగా వండి విద్యర్థులకు అందించాలని, వారిఆరోగ్యాన్ని కాపాడుతూ, వారు చదువులో ముందుండేలా దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీల సమన్వయకర్త సలోమికరుణ,విద్యాశాఖ సమన్వయకర్తలు నరసయ్య, ప్రవీణ్ కుమార్, లింబాద్రి, సోన్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని లతాదేవి, డిఆర్పి సమత, శిక్షణ పొందిన వంట సిబ్బంది వసంత, శిరీష, జిల్లాలోని కేజీబీవీ, యుఆర్ఎస్ మోడల్ స్కూల్, రెసిడెసియల్ స్కూల్ పాఠశాలల వంట సిబ్బంది. పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతీఒక్కరిది

### ఎంపిడిఒ కోట ప్రసాద్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ అన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్‌జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రోఫెసర్ జయశంకర్ బడిబాట క్యాక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్‌గాం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపిడిఒ కోట ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, బడి మానేసిన పిల్లలను బాల కార్మికులు కాకుండా బడుల్లో చేర్పించేలా గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమలత, మాజీ ఎంపిటిసి అరికిల్ల కుమార్, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత



**ప్రజాపక్షం/సిర్పూర్ (టి):** సిర్పూర్(టి) మండలపరిధిలోని వివిధ ప్రాంతాల్లో తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకున్న బాధితు ఫోన్‌లను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసి శుక్రవారం బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ కమలాకర్ తెలిపారు. సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్ పరిధిలో జక్కాపూర్‌కు చెందిన సైద్ హాజీ, రాంటెంకి గౌతమ్ అనే వ్యక్తులు తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకుని ఫిర్యాదు చేయడంతో అట్టి మొబైల్ ఫోన్‌లను రికవరి చేసి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే సిఇఐఆర్ పోర్టల్ లో పూర్తి వివరాలు పొందపర్చాలని దీంతో పోగొట్టుకున్న ఫోన్‌లను త్వరగా రికవరి చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## సిర్పూర్(టి)లో 'మనఊరు' మనబడి



**ప్రజాపక్షం/ సిర్పూర్(టి):** బడిఈడు పిల్లలందరికి మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏటా నిర్వహించే కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం సిర్పూర్ (టి) మండలంలోని వేంపల్లి జడ్పిఎస్ఎస్ పాఠశాలలో పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థుల నమోదు పెంపు, ప్రభుత్వ పాఠశావలల్లో విద్యార్థుల సంఖ్యను పెండం ప్రధాన లక్ష్యమని, నాణ్యమైన విద్య ప్రభుత్వ బడుల్లో అందిస్తున్నామని అన్నారు. బడికిరాని పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా చూడడం, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించేలా చూడాలన్నారు. విద్యార్థుల నమోదును పెంచే లక్ష్యంతో బడిబాట కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి, మాధవి, సునిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి చెరువు శిఖం భూమి కబ్జాపై గ్రామస్తుల ఫిర్యాదు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి గ్రామ పరిధిలోని చెరువు శిఖం భూమి దాదాపు 20ఎకరాలు కబ్జాకు గురై అన్యాక్రాంతమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమిని గత 15సంవత్సరాలుగా రెంజల్ మండలం ధూపల్లి గ్రామానికి చెందిన బొమ్మిడ లక్ష్మారెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసివ్యవసాయం చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బ్రహ్మణ పల్లి గ్రామస్తులు గతంలో ఇరిగేషన్ డిపార్టమెంట్కు, అలాగే బోధన్ ఆర్డీఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదని శిఖం భూమిని కాపాడాలని బోధన్ సబ్ కలెక్టర్ను కోరారు. చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురవడం వల్ల చెరువు సామార్థ్యం తగ్గిపోవడమే కాకుండా గ్రామ పర్యావరణంపైనా, భూగర్భజలాల పైనా తీవ్ర ప్రభావం పడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే విచారణ జరిపి, కబ్జాకు గురైన శిఖం భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని బ్రహ్మణపల్లి గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు.

## మంగళ్వాహాడ్పై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండలంలోని మంగళ్వహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రాంతీయ చెరువు, వరి పరిశోధనస్థానం, రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షహనాజ్, అసోసియేట్ ప్రొఫెసర్ మ్లాలాడుతూ.. పురుగుల మందుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పంట సాగు ఖర్చులను తగ్గించుకోవడానికి అవసరం మేరకు మాత్రమే నత్రజని ఎరువులును వేసుకోవాలని సూచించారు. సమగ్ర సస్య రక్షణ చర్యలను పాటించాలన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పన మాట్లాడుతూ.. వ్యవసాయ పరికరాలను విరివిగా ఉపయోగించుకోవాలన్నారు. ఏవో సిద్ది రామేశ్వర్ మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా వేసవి దుక్కులు చేసుకోవాలని, జనుము, జీలుగు వంటి పంటలను వరి పంటకు ముందు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి జ్యోతి, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# నవోదయ తరగతులకు ఆటంకాలుండొద్దు

### మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ యేడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్గాంధీ హన్మంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్గాంధీ హన్మంతు శుక్రవారం డైట్ కళాశాలను సందర్శించి తరగతుల నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించటం జరుగుతుందని, రెండుసెక్షన్లలో 80మంది విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతిగదులు, డార్మెటరీ, డనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యే నాటికి ఈనెల 12లోగా పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని చెత్తచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈఈ శంకర్ తదితరులున్నారు.

# ఉద్యాన పంటలకు మరింత ప్రాధాన్యత

**ప్రజాపక్షం/నందిపేట్:** రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ నుంచి ఉద్యానపంటలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించనుండడంతో సాగు విస్తీర్ణం పెంచనుంది. కేంద్ర ప్రభుత్వ సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ కింద 145 కోట్ల వ్యయం చేసే ఈ కార్యక్రమానికి తన వాటాగా 60 శాతం నిదులు అంటే 87 కోట్లు, రాష్ట ప్రభుత్వం తన వాటాగా 58 కోట్ల రూపాయలు ఖర్చుచేయనున్నారు. ఈ వానాకాలంలో రాష్ట్రంలో 9818 హెక్టార్లలో సాగు లక్ష్యంగా నిర్ణయించారు. కూరగాయలు, పూలతోటలు సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ద్వార రైతుల ఆదాయ మార్గాలు పెంచేందుకు ఈ పథకాన్ని రూపొందించారు. ఉద్యానవన శాఖ బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనుంది. ఎస్సి, ఎస్టిలకు వంద శాతం, బిసిలకు 90 శాతం, చిన్న సన్నకారు రైతులకు 75 శాతం రాయితీతో పరికరాలు అందిస్తుంది.

# నిర్మల్ జిల్లాను డ్రగ్ఫ్రీ జిల్లాగా.. కళాబృందం ప్రచారం



**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** నిర్మల్ జిల్లా దిల్వార్పూర్ మండల్ బన్సపెల్లి,దిల్వార్పూర్ మండల కేంద్రంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మన నిర్మల్ ప్రగతి పథం చైతన్యరథం ప్రత్యేక కార్యక్రమంలో శుక్రవారం రోజు నిర్మల్ జిల్లాను డ్రగ్స్ఫ్రీ జిల్లాగా ఏర్పాటు చేసే క్రమంలో భాగంగా మత్తు పదార్థాల వల్ల జరిగే అవర్థాలను ముఖ్యంగా యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు,మత్తు పదార్థాలకు దూరంగాఉండాలని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలియజేయడం జరిగింది.అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపైన, సీనియర్ సిటిజన్, యాక్ట్పైన, బాల కార్మికుల నిర్మూలన, బాల్యవివాహాల నిర్మూలన, భేటి బచావో భేటీపడావో, సీజనల్ వ్యాధుల పైన వివిధ అంశాల పైన గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటల ద్వారా, మ్యాజిక్షో ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయ బృందం,గ్రామప్రజలు,తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొనడం జరిగింది. కళాకారులు ఏలిశెట్టి సుదర్శన్, కదారి రఘునాథ్,తిరునగరి సుధాకర్ స్వామి, చెనిగారపు నాగరాజు, తోట లక్ష్మణ్ పాల్గొన్నారు.

### మందుబాబులకు అడ్డాగా...

# అటవీ అధికారుల నివాస గృహం



**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని వాంకిడి అటవీ సెక్షన్లో అటవీ అధికారులకు నివాసయోగ్యపై ఆ సెక్షన్ పరిధిలోని సమస్యలపై నిరంతరం నిగా పెట్టి ఉండడానికి అటవీ అధికారులకు నిర్మించిన నివాస గృహము గత కొన్ని రోజులుగా మందుబాబులకు అడ్డగా మారింది అటవీశాఖ నివాసగృహాలలో ఏ అధికారి అందుబాటులో ఉండకుండా కేవలం విధులు నిర్వహించి పట్టణ ప్రాంతాలకు వెళ్తుండడంతో నివాస గృహలు నిరుపయోగంగా మారి చుట్టుపక్కల పిచ్చి మొక్కలతో స్లాబు పైన మందు సీసాలతో బీరు సీసాలతో నివాస గృహం వరండాలో మందుబాబులకి అడ్డాగా మారి నిరుపయోగంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు అంటున్నారు. గుట్టలు గుట్టలతో నిండి ఉండి నిరంతరం అటవీ ఉత్పత్తులపై అటవీ జంతువుల పై నిఘా ఉంచాల్సిన అధికారులు నివాస గృహాన్ని ఉపయోగించుకోకుండా అందుబాటులో ఉండడంలేదని సెక్షన్ పరిధిలోని గ్రామాల ప్రజలంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివాసగృహాన్ని చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని అంటున్నారు.

# రాజకీయాలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ప్రజాపక్షం/బైంసా :** కష్టాల్లో ఉన్న ప్రతి పేదవానికి రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శుక్రవారం బైంసా లోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో 102మందికి 48లక్షల రూపాయల విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.18 నెలల కాలంలో ఇప్పటివరకు 2700 మందికి ఆర్థిక సహాయం ఇచ్చామన్నారు.అనంతరం మాజీ జడ్.పి.టిసి సొలంకి భీమ్రావ్,మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల కాలంలో పెద్ద మొత్తం లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన ఘనత ఎమ్మెల్యే దేనన్నారు.ప్రజల కోసం ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి,ఆరుగురు వ్యక్తి గత సహాయకులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి అబ్దుల్ రజాక్,మాజీ వైస్ ఎం.పి.పి.నర్సారెడ్డి,బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము,మండల అధ్యక్షురాలు సిరు సుష్మ రెడ్డి,మాజీ ఎంపిటీసీ అశోక్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,బిజెపి పట్టణ,మండల బాధ్యులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో స్కూల్ బిల్డింగ్..

### స్కూల్ ఆవరణలో ఆడుకుంటున్న పిల్లలకు గాయాలు..

### బైంసా ఏరియా ఆసుపత్రికి తరలింపు..



**ప్రజాపక్షం/బైంసా:** కుభీర్ మండలం అంతర్ని గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న ఓ ప్రాథమిక పాఠశాల బిల్డింగ్ కూలిన ఘటనలో నాలుగురు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. చాలాకాలంగా శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్. పాఠశాలకు సెలవులు ఉండడంతో తప్పిన పెను ప్రమాదం శుక్రవారం మధ్యాహ్నం పిల్లలు అక్కడ నుంచి పారిపోయారు ఇద్దరు పిల్లలు భవనంలో ఇరుక్కుపోగా గమనించిన యువకులు బయటకులాగారు సాయికుమార్ తలకు బలమైన గాయాలు కాగా, గామానికిచెందిన ప్రేమ్కుమార్ కాలుకు గాయాలయ్యాయి. వెంటనే బైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉద్యాన పంటలకు ప్రాధాన్యత

**ప్రజాపక్షం / నందిపేట్ :** రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ నుంచి ఉద్యానపంటలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించనుండడంతో సాగు విస్తీర్ణం పెంచనుంది. కేంద్ర ప్రభుత్వ సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ కింద 145 కోట్ల వ్యయం చేసే ఈ కార్యక్రమానికి తన వాటాగా 60 శాతం నిదులు అంటే 87 కోట్లు, రాష్ట్రం తన వాటాగా 58 కోట్ల రూపాయలు ఖర్చుచేయనున్నారు. రాష్ట్రంలో 9818 హెక్టార్లలో సాగు లక్ష్యంగా నిర్ణయించారు. కూరగాయలు, పూలతోటలు సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ద్వార రైతుల ఆదాయ మార్గాలు పెంచేందుకు ఈ పథకాన్ని రూపొందించారు. ఉద్యానవన శాఖ బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనుంది. ఎస్సి, ఎస్టిలకు వంద శాతం, బిసిలకు 90 శాతం, చిన్న సన్నకారు రైతులకు 75 శాతం రాయితీతో పరికరాలు అందిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్ రూ. 64 వేల 800, బొప్పాయి, సీతాఫలంకు రూ. 7200, నిమ్మ, మామిడికి రూ. 19 వేల 200, పూలు, ఉల్లి పంటలకు రూ. 8100 రాయితీ ఇస్తారు. పవర్ టిల్లర్కు 80 వేలు, పవర్ వీడర్కు 60 వేలు, బుష్ కట్టర్కు 20వేలు స్ప్రేయర్లు వంటి పనిముట్లకు రాయితీ ఇస్తారు. ఈ మేరకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వస్తున్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు కృషి చేస్తుంది.

## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు: కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు శనివారం నాటి వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

ప్రముఖ కంటి వైద్య నిపుణులు శరత్ జోషి



ప్రజాపక్షం/నిజామాబాద్అర్బన్: సర్వేంద్రియానాం, నయనం ప్రధానం అని ఆర్యోక్తి ఉందని మానవ దేహంలో కళ్లకు అంతటి ప్రాముఖ్యత ఉందని కాబట్టి కళ్లను కాపాడుకోవడం ప్రధాన బాధ్యత అని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శరత్ జోషి అన్నారు. శుక్రవారం నిజామాబాద్లోని ఆల్ పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్లో అగర్వాల్ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఐక్యాంపులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్యంలో కళ్లను కాపాడుకోవడం చాలా ముఖ్యమని సీనియర్ సిటిజన్లకు, పెన్షనర్లకు ఐ స్క్రీనింగ్ టెస్టులను తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు ఐ స్క్రీనింగ్ టెస్టులు దాదాపు 140 మందికి నిర్వహించారు. ముఖ్య అతిథికి పెన్షనర్స్ జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఈవిఎల్ నారాయణ, ఎండి హమీదుద్దీన్, సాంబశివరావు, పిఎల్వి జీవన్రావు, మేరీ, లక్ష్మినారాయణ, లావు వీరయ్య, రైసుద్దీన్, సిర్ప లింగయ్య, మదుసూదన్, అగర్వాల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం.. కేసు నమోదు

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు కన్పించకుండా పోయిన ఘటన చోటుచేసుకుంది. తెలిపిన వివరాల ప్రకారం సాయి కుమార్(27) గత సంవత్సర కాలంగా సరైన ఉద్యోగం దొరకక పోవడంతో ఇంట్లోనే ఉంటున్నారని ఈ విషయమై తీవ్రంగా కుమిలిపోతున్నారని ఆయన భార్య తెలిపారు. గత నెల మే 4వ తేదిన మధ్యాహ్నం సమయంలో సాయి కుమార్ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారని, అప్పటి నుంచి తిరిగి రాలేదని అధిక తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మహిళ శుక్రవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చి తన భర్త గట్టుపల్లి సాయికుమార్ (27) అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. దర్యాప్తు ప్రారంభించామన్నారు.

### జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను

# సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం

జిల్లా కలెక్టర అభిలాష అభినవ్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా అంతటా వరి కొనుగోలు చివరి దశకు చేరుకున్నదని,మిగిలిన ధాన్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అకాల వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురైనప్పటికీ,అధికారుల సమిష్టి కృషితో సజావుగా కొనుగోలు కొనసాగిందని చెప్పారు.తడిసిన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి మద్దతు ధరకు సేకరిస్తున్నామని,ఒక్క గింజ మిగలకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటివరకు 1,76,843 మె.టన్నుల వరి సేకరించామని,గత ఏడాదితో పోలిస్తే 6,090 మె టన్నులు అధికమని చెప్పారు.38,841 మంది రైతులు పడి విక్రయించగా మొత్తం ప్రక్రియను డీసీఎస్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 9182958858 ను సంప్రదించాలని సూచించారు.రైతులకు అసౌకర్యం కలగకుండా,అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,డీసీఎస్ఓ కిరణ్ కుమార్,మేనేజర్ సుధాకర్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టి బాధ్యతతో

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: నిర్మల్ మండలంలోని ముజ్గీ, గ్రామంలోని ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు పాల్గొన్నారు. ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో మొదటి రోజున ఘనంగా ప్రారంభించి, ర్యాలీ, గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా బడిబాట ప్రతిజ్ఞ కూడా చేయాల్సి ఉంటుందని తెలిపారు. సభలోని గ్రామస్తులు, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో ప్రస్తుతం ఎన్నోసౌకర్యాలతో మెరుగ్గా తయారయ్యాయని, ఉన్నత అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, వినూత్న విద్యా కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయని, డిజిటల్ తరగతులు, కృత్రిమమేధ, కంప్యూటర్ పరిజ్ఞానం మొదలగు అంశాలు కూడా అందుతున్నాయని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు ప్రస్తుతం ఆలోచించి, ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసి వారి విద్యా ప్రగతికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు తయారుచేసిన కరపత్రాలను విడుదల చేశారు. మండల విద్యాధికారి పద్మావెంకటేశ్వర్, విద్యాశాఖ సమన్వయకర్తలు, ప్రవీణ్కుమార్, నరసయ్య, లింబాద్రి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధీర్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చైల్డ్పోర్న్ వీడియోలు చేసినా, సోషల్ మీడియాలో

# అప్లోడ్ చేసినా కఠినచర్యలు తప్పవు

ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా నమోదు చేయబడుతుంది

ఇలాంటి చర్యలపై జిల్లా సైబర్ టీం ద్వారా ప్రత్యేక దృష్టి: ఎస్పీ డా.జి. జానకి షర్మిల



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలులు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్చేయడం, ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడేవారిపై చట్టప్రకారం కఠినమైన పోక్సోకేసులు చేయబడతాయని హెచ్చరించారు. పోర్న్వీడియోలు చూడటం, వాటిని తయారుచేయడం, పంపిణీ చేయడం, ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సమాజంలో అసభ్యతను వ్యాప్తిచేయడమే కాకుండా, మహిళలు, పిల్లల గౌరవాన్ని దిగజారుస్తాయి. అంతేకాకుండా, ఇది సైబర్ నేరాల పరిధిలోకి వస్తుంది. సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుందని,జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై జిల్లా ఐటీ నిపుణులు ద్వారా నిందితులను గుర్తించి ఇదివరకే వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి,ఇటువంటి తప్పుదోవ పట్టించే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా వినియోగంపై నిఘా ఉంచాలని,వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే 8712659599 కు సమాచారం అందించాలని కోరారు.

## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాపక్షం/ఆర్మూర్: ఆలూరు మండల కేంద్రంలో శుక్రవారం రహస్యప్రదేశంలో ఏడుగురు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంమేరకు ఎస్హెచ్ఓ సత్యనారాయణ పేకాట స్థావరంపై దాడిచేసి అరెస్టు చేశారు. అరెస్టుచేసిన వారిలో అబ్దుల్కరీం, బంజే ప్రవీణ్, చామంతి నరసయ్య, నీలంరంజిత్, దోరనారాయణ, సున్నపు లింగంను అదుపులోకి తీసుకొని వారి వద్దనుంచి పదివేల ఎనిమిది వందల ముప్పై రూపాయల నగదు, ఐదు సెల్ఫోన్స్, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్హెచ్ఓ సత్యనారాయణ తెలిపారు.

## ప్రైవేట్కు దీటుగా...



ప్రజాపక్షం/మోర్తాడ్: ప్రైవేట్కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాలను తల్లిదండ్రులకు బడిబాట ద్వారా వివరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలోమధునగర్ ప్రాథమికొన్నత పాఠశాల, వడ్డెర కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు ఎఎన్ఎం, వీడీసీ ఛైర్మన్ వీడీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహిపాల్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అందరికీ విద్య ప్రభుత్వ బాధ్యత



ప్రజాపక్షం/ఎడపల్లి: అందరికీ విద్య ప్రభుత్వ బాధ్యత అని ఆయా పాఠశాలల ఎడపల్లి మండల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత విద్య, ప్రైవేట్కు ధీటుగా బోధన సాగుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ఆయాగ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్కు ఎంపికైన విద్యార్థినికి అభినందనలు

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని జీ.వెన్నెల నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైంది. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా అభినందించారు. అనంతరం హెచ్ఎం సురేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ఉన్నత విద్య నుఅభ్యసించడానికి ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు నెరవేరుస్తున్నాయని అన్నారు. ఈ పరీక్షల్లో వెన్నెల విజయం సాధించడం ఎంతో గర్వం చదగిన విషయమని, ఆమెకు ప్రత్యేక శిక్షణ అందించిన గణిత ఉపాధ్యాయులు సాయిలుని ఈ సందర్భంగా అభినందించారు.వెన్నెలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగు, రాయితీ పథకాలపై అవగాహన



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మండలంలోని అంకన్నగూడెం గ్రామం ములుగు మండలంలో జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యాన పంటల సాగు, రాయితీ పథకాలపై గ్రామ రైతులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ సంజీవరావు మాట్లాడుతూ రైతులు వివిధ రకాల పండ్లు, కూరగాయలు పంటలు సాగు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అదేవిధంగా వివిధ పంటల సాగు విధానం చీడపీడల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా రైతులు ఇందిరా సౌర గిరి జలవికాస పథకం క్రింద ఆయిల్ ఫామ్, వివిధ రకాల పండ్ల తోటలు రాయితీపై సాగు చేయొచ్చునని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్‌లో భాగంగా రైతులు రాయితీపై వివిధ రకాల పండ్ల తోటల కూరగాయలు సాగు చేసుకోవచ్చని వివరించారు. 50 శాతం రాయితీపై మల్చింగ్ రాయితీ ఉంటుందని, పందిరి కూరగాయల సాగు కూడా చేసుకోవచ్చని వివరించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఎకరానికి రూ.1140 మొక్కకు 20 రూపాయల చొప్పున కడితే రైతులకు ఎకరానికి 57 మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నాలుగవ సంవత్సరం వరకు ఎకరాకి రూ.4200, అంతర పంటల సాగు యాజమాన్యం క్రింద ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే వివిధ రకాల పండ్లు పూలు కూరగాయలు, పత్తి సాగు చేసే రైతులకు బిందు, తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బిందు సేద్య పరికరాలు చిన్న, సన్నకారు రైతులకు 5 ఎకరాలలోపు రైతులకు 90 శాతం రాయితీ 5 ఎకరాలపైన రైతులకు 80 శాతం రాయితీ, ఎస్సి, ఎస్టి రైతులకు 100 శాతం రాయితీ అని వివరించారు. రాయితీ పొందాలనుకున్న రైతులు ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి డి సంజీవరావు, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్, ఉద్యాన విస్తీర్ణ అధికారి రమేష్, కెవెన్ బయో సైన్స్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు హేమంత్ రెడ్డి, నవీన్ నాయక్, జగదీష్ నాయక్, పరీక్షిత్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, రైతులు వీరయ్య, కనకయ్య, రామయ్య, రమేష్, సాంబయమ్మ, మాణిక్యం, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కృషి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** పేదల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తుదని బీజేపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ అన్నారు. బీజేపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సంకల్పం సాకారం సుపరిపాలనలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయంటే అవి 14, 15 ఫైనాన్స్ నిధులతోనే అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాంబ్రహ్మాచారి, రాజు, శ్రీనివాస్, యువమోర్చా నాయకులు వెంకటేష్, నాయకులు కనకరాజు, సాంబరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

### బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** కొత్తగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను కోరారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ములుగులో నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీని ప్రజల అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డ్రైయినేజీ, లోతట్టు ప్రాతాలలో వర్షపు నీరు వచ్చి ఇండ్లలోకి వెళ్ళడం బదుగు, బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించే విధంగా మున్సిపాలిటీ కమిషనర్ చేయాలని సూచించారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు గాదం కుమార్, దొంతి రెడ్డి రవి రెడ్డి, ములుగు మండలాధ్యక్షుడు రాయించు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## టిబి రహిత తెలంగాణకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**టిబి రహిత తెలంగాణకై కృషి చేయాలని ములుగు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో వంద రోజుల క్యాంపెయిన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం సిబ్బందిని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై దృష్టి టిబి రహిత తెలంగాణకై కృషి అనే నినాదంతో గ్రామాలలో వైద్య సిబ్బంది ముందుకెళ్ళాలని తెలిపారు. గ్రామాలలో మొదట పాత టిబి కేసులు, మద్యపానంకు అలవాటైన వ్యక్తులు, మధుమేహం కలిగిన వ్యక్తులు, హెచ్ఐవితో బాధపడుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిలో ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షల నిర్వహణకు గ్రామాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకొని షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో తేమడ పరీక్షలు చేయించాలని సిబ్బందికి తెలిపారు. నిస్సహాయక స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిని కూడా 108 వాహనాల ద్వారా జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్ళి ఎక్స్‌రేలు, సిబి నాట్ పరీక్షల ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో టిబి నిర్ధారణ చేసి వారికి మందులను పంపిణీ చేయాలని అన్నారు. టిబి నిర్ధారణమైన వ్యక్తులను వివరాలను టిబి మిత్ర భాగస్వాములను చేసి వారికి న్యూట్రిషియన్ కిట్స్, ఆర్థిక సహాయం అందేటట్లు చూడాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, టిబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య, చంద్రమౌళి, రాజు, ల్యాబ్ టెక్నీషియన్, టిబి ప్రోగ్రం సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ కాలయాపన సరికాదు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై కమిటీల పేరుతో కాలయాపన చేసే దోరణి సరైంది కాదని, పోరాటాలు చేయాల్సిన అనివార్యత కల్పించవద్దని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 పెండింగ్ డీఏలలో కనీసం మూ డు డీఏలనైనా వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ సమస్యలపై ప్రభుత్వం ఇదే సాచివేత దోరణితో వ్యవహరిస్తే స్వతంత్ర పోరాటాలతోపాటు ఉపాధ్యాయులను ఏకం చేసి ఐక్య ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఖాళీ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, మోడల్ స్కూల్ టీచర్లకు పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, గురుకుల, మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింత వేతనాలు ఇవ్వాలని, కేజీబీవీ టీచర్లకు మినిమం స్కేలు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సూరారంలో నూతన పెట్రోల్ పంప్ ప్రారంభం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలంలోని సూరారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ వారి శ్రీవినాయక ఫిల్లింగ్ స్టేషన్‌ను శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి సేల్స్ అధికారి ఆకాష్ తో కలిసి ప్రారంభోత్సవం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ వారు వినియోగదారులకు నాణ్యతతో కూడిన పెట్రోల్ అందిస్తున్నారని అన్నారు. వ్యాపారం ప్రారంభించడం గొప్ప విషయమని వ్యాపారం అనేది పదిమందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. పెట్రోల్ పంప్ ప్రారంభించడం అభినందనీయమని పెట్రోల్ పంప్ యజమాని తడకల కిరణ్ వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు.చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు పెట్రోల్ పంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు కోట రాజబాబు,మహాదేవపూర్ మాజీ ఎంపిటీసి ఆకుతోట సుదాకర్,మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,సూరారం మాజీ ఎంపిటీసి మద్క తిరుమల ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చల్ల రమేష్ రెడ్డి,నాయకుడు ఆన్కారి ప్రకాష్, వివిధ గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## గూడూరులో ఎంపి బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మానుకోట ఎంపి పోరిక బలరాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలో ఎంపి బలరాం నాయక్ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలు పంపీణి చేశారు . ఎంపి బలరాం జన్మదిన వేడుకలో మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రదాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాష కన్నబోయిన వెంకన్న హెచ్ శివ యాదగిరి మహెష్ రమేష్ మంజ హరినాయక్ తదితరులు పాల్గోన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి

### మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి

**ప్రజాపక్షం/గూడూరు:**భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూ భారతి తీసుకోచ్చిందని మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి ఆమే అన్నారు.శుక్రవారం బోల్లెపల్లి దామరవంచ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ఆమే పాల్గోని ఆమే మాట్లాడుతూ భూ భారతి చట్టంపై ఆవగాహన కల్పించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టంఅమలు చేస్తోందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు వారసత్వ భూములు నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు సర్వే నంబర్ మిస్సింగ్ పట్టాపాస్ బుక్కులు లేకపోవడం ప్రభుత్వ భూములను సాదాబైనామా కేసులు భూములు సమస్యలు భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబందించిన దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కోత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిర్ధేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో తాహసీల్దార్ నాగ భవాని అదికారులు రైతులు పాల్గోన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన పలు పాఠశాలల విద్యార్థులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** 2024–25 విద్యాసంవత్సరానికి గాను 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించబడే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు. పాలకుర్తి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బానోతు సంధ్య, లా వుడియా బేబీ, గుగులోతు జగన్, ఈరవెన్ను చరణ్, గీతిక, ప్రశాంతి, సాత్వికలకు ప్రతి సంవత్సరం రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందించబడుతాయని పాఠశాలల హెచ్ఎంలు శోభారాణి, నరేందర్‌లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతండా (కె)గ్రామంలో బడిబాట కార్యక్రమం, గ్రామసభ ర్యాలీ నిర్వహించారు. ఆమె హాజరై మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు కృషి చేస్తున్నారన్నారు. పాఠశాల హెచ్ఎం శేషగిరి రావు, పంచాయితి కార్యదర్శి మోహన్, ఉపాధ్యాయ బృందం అనిల్, నవీన్, అంగన్వాడి కార్యకర్తలు, వివోలు, విద్యార్థులు పాల్గొన్నారు.